# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 114 ఆదివారం 01-02-2026 పేజీలు : 4 వెల : 2/-

Website:- https://www.crimecounter.in/



క్రైం కౌంటర్ News

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## చీపునుంతల లో విజయవంతమైన ఉచిత మెడికల్ క్యాంపు ...



క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి: -

రంగా రెడ్డి జిల్లా, తలకొండపల్లి మండలం, చీపునుంతల గ్రామంలో హైదరాబాద్ కామినేని హాస్పిటల్ డాక్టర్స్ సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ శృతిక, డాక్టర్ రిషి చీపునుంతల, తుమ్మలకుంట తాండ రెండు గ్రామాల యొక్క సుమారు 280 మంది గ్రామ ప్రజలకు బీపీ, షుగర్, కంటికి సంబందించిన పరీక్షలు, జ్వరం, వొళ్ళు నొప్పులు, కాళ్ళ నొప్పులు మొదలగు ఇతర సమస్యలకు పరీక్షలు నిర్వహించి చూడడం జరిగింది. డాక్టర్ మాట్లాడుతూ చిన్న చిన్న జాగ్రత్తలు పాటించి, ప్రతీ రోజు ఉదయం వ్యాయామం చేస్తూ, సరైన ఆహారం తీసుకోని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ మాట్లాడుతూ. డాక్టర్స్ దైవంతో సమానం అనే సామెత గుర్తుకొస్తుంది. ఇలాంటి మంచి కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు చేయడం చాలా సంతోషకారం, డాక్టర్స్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి రాజు, మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మిద్దా చెన్నకేశవులు, వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్, ఎం.రాజు, గుమ్మడి శారదా, ఆల్వాల్ రెడ్డి, అంజమ్మ, సిహెచ్ రాజు, సెక్రటరీ యాదగిరి, జిపిఓ భాగ్యలక్ష్మి . టెక్నీషియన్.టీ. సందీప్, నాయకులు, గ్రామస్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## స్థానికులకు అవకాశం ఇవ్వండి. వలసదారులను నివారించండి



- 14వ వార్డు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దు.
- వలసదారులు వద్దు స్థానికులే ముద్దు.
- 14వ వార్డులో బీసీలు ఎవరు నచ్చకపోవడం అత్యంత బాధాకరం.
- లోకల్ ముద్దు నాన్ లోకల్ వద్దు.
- అందరి అభిప్రాయాలతో
- రామినేని శ్రీను ని అభ్యర్థిగా ప్రకటిస్తున్నాం.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 31 ( జిల్లా బ్యూరో)

కోదాడ పట్టణంలోని 14వ వార్డులో బలమైన బీసీ అభ్యర్థులు ఉండగా కాంగ్రెస్ పార్టీ బయట అభ్యర్థుల్ని నిలబెట్టే ఆలోచనను పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం రామినేని శ్రీనివాసరావు నివాసంలో నామినేషన్లు వేసిన స్వతంత్ర అభ్యర్థులు, వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశమై అందరూ ఏకాభిప్రాయంతో రామినేని శ్రీను తమ అభ్యర్థిగా ప్రకటించారు. తమ వార్డులో కుల మతాలకు అతీతంగా అందరం కలిసికట్టుగా ఉంటామని ఎంతోమంది మేధావులు ఉన్న ఈ వార్డులో బయట వ్యక్తులు వచ్చి ఇక్కడ పెత్తనం చేస్తామంటే చూస్తూ ఊరుకోమన్నారు. ఇది తమ ఆత్మ గౌరవానికి సంబంధించిన విషయమని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇప్పటికైనా ఆలోచించి రామినేని శ్రీనుని పార్టీ అభ్యర్థిగా ప్రకటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. లోకల్ ముద్దు నాన్ లోకల్ వద్దు అంటూ పోస్టర్లు పట్టుకొని నినాదాలు చేశారు. మా వార్డులో స్థానిక నాయకులను చిన్న బుచ్చే విధంగా బీసీలు ఎవరు నచ్చకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఈదుల కృష్ణయ్య, ఎయిర్ ఫోర్స్ వెంకటరెడ్డి, పట్టాభి రెడ్డి, జైపాల్ రెడ్డి, షేక్ మీరా, యేసయ్య, నామినేషన్ వేసిన అభ్యర్థులు రామినేని శ్రీనివాసరావు, అలీ, ముత్తయ్య యాదవ్ ఉమామహేశ్వరరావు వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కవిత జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

క్రైమ్ కౌంటర్ న్యూస్ చిలుకూరు ఫిబ్రవరి 1 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని

ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు

-ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో

-మన చిలుకూరు మండల కేంద్రంలోని

కవిత జూనియర్ కళాశాలలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కావున చిలుకూరు మండల కేంద్రంలోని టెన్త్ క్లాస్ విద్యార్థులు అందరూ తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు, విద్యార్థి సంఘాలు, యువకులు, పాల్గొన్నారు.

## నాలుగో వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా.




నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా సుల్తాని సుజాత రాంబాబు.

క్రైం కౌంటర్ న్యూస్ కోదాడ, జనవరి 31 ( జిల్లా బ్యూరో)

మున్సిపల్ ఎన్నికల్లో కోదాడ మున్సిపల్ పరిధిలోన నాలుగవ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సుల్తాని సుజాత రాంబాబు అన్నారు. శుక్రవారం ఆమె నివాస గృహం నుండి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు అభిమానులు మధ్య నామినేషన్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సుజాత రాంబాబు మాట్లాడుతూ 4 వ వార్డు ను అభివృద్ధి , ప్రజలకు సేవ చేసేందుకు ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నాననీ తెలిపారు. నాలుగవ వార్డులో అనేక మౌలిక సదుపాయాలు, విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ , సీసీరోడ్లు, వార్డు పరిశుభ్రత పరిష్కారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు పద్మావతి రెడ్డి పూర్తి సహకారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో మరో కొత్త షాపింగ్ మాల్..



హైదరాబాద్ నాంపల్లిలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెడుతూ దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక 'రోబోటిక్ పార్కింగ్ సెంటర్' అందుబాటులోకి వచ్చింది. శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిని ప్రారంభించారు. దాదాపు రూ.102 కోట్లతో 15 అంతస్తులుగా నిర్మించిన ఈ కాంప్లెక్స్‌లో 10 అంతస్తులు పార్కింగ్‌కే కేటాయించారు. ఇందులో 200 కార్లు, 200 బైకులు పార్క్ చేయవచ్చు. పార్కింగ్‌తో పాటు ఇందులో షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు.. నగరం అందాలను చూసేందుకు పైన వ్యూయింగ్ డెక్ కూడా ఉన్నాయి భాగ్యనగరంలో వాహనం పార్క్ చేయాలంటే చాలు.. అదో పెద్ద యుద్ధంలా అనిపిస్తుంది. ఎక్కడ పార్క్ చేద్దామన్నా స్థలం ఉండదు. ముఖ్యంగా నాంపల్లి వంటి రద్దీ ప్రాంతాల్లో ఖాళీ జాగా కోసం వెతకడం తలకు మించిన భారంగా ఉంటుంది. నాంపల్లి దగ్గర ఇటు మెట్రో, అటు రైల్వే స్టేషన్ ఉండటంతో ఎప్పుడూ రద్దీ నెలకొంటుంది. అయితే నగరవాసుల ఈ కష్టాలకు చెక్ పెడుతూ.. నాంపల్లి జంక్షన్ వద్ద దేశంలోనే మొట్టమొదటి సారిగా పూర్తిస్థాయి ఆటోమేటెడ్ పార్కింగ్ కేంద్రాన్ని శనివారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. మనుషుల ప్రమేయం లేకుండా.. కేవలం మెషిన్ల సాయంతో నడిచే ఈ పార్కింగ్ సౌకర్యం ఇప్పుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పార్కింగ్ సెంటర్ ప్రత్యేకత ఏమిటంటే.. ఇక్కడ మనం కారు ఆపడానికి కష్టపడాల్సిన అవసరం లేదు. డ్రైవర్లు తమ కారును లోపల ఉండే ఒక పెద్ద టేబుల్ మీద ఆపి.. ఇంజిన్ ఆఫ్ చేసి దిగిపోవాలి. ఆ తర్వాత ఒక కార్డును స్వైప్ చేస్తే చాలు.. రోబోటిక్ సిస్టమ్ ఆ కారును లిఫ్ట్ సాయంతో పైకి తీసుకెళ్లి ఖాళీగా ఉన్న చోట భద్రపరుస్తుంది. మళ్ళీ మనం వెళ్లేటప్పుడు కార్డు వాడితే.. నిమిషాల్లో మన కారు మన ముందుకు వస్తుంది. దీనికోసం జర్మనీకి చెందిన అత్యాధునిక టెక్నాలజీని వాడారు. ఈ పార్కింగ్‌కు హైదరాబాద్ మెట్రో రైల్ 2 వేల చదరపు గజాల స్థలం ఇచ్చింది. దీనిలో సుమారు రూ.102 కోట్ల వ్యయంతో నోవమ్ సంస్థ ఈ పార్కింగ్ సౌకర్యాన్ని నిర్మించింది.

## నిన్ను చంపి నీ భర్తతో కాపురం చేస్తా'..



వికారాబాద్ జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. మర్పల్లి మండలం బిల్‌కల్‌లో వివాహేతర సంబంధం ఒక వ్యక్తి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. చేరాల నర్సింలు (39) అనే రైతును బండరాళ్లతో కొట్టి దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. అదే గ్రామానికి చెందిన బేగరి నర్సమ్మతో ఉన్న అక్రమ సంబంధం నేపథ్యంలో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలోనే నర్సమ్మ, ఆమె భర్త పాపయ్య కలిసి నర్సింలును పొలం వద్ద హత్య చేసినట్లు మృతుడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. వికారాబాద్ జిల్లాలోని మర్పల్లి మండల పరిధిలో గల బిల్‌కల్ గ్రామంలో ఓ వ్యక్తి అత్యంత దారుణ హత్యకు గురయ్యాడు. శుక్రవారం ఉదయం రక్తపు మడుగులో పడి ఉన్న అతడి మృతదేహాన్ని చూసిన గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు. వివాహేతర సంబంధమే ఈ హత్యకు ప్రధాన కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో తేల్చారు. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బిల్‌కల్ గ్రామానికి చెందిన చేరాల నర్సింలు (39) వ్యవసాయమే జీవనాధారం చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడు. అదే గ్రామానికి చెందిన బేగరి నర్సమ్మ అనే మహిళతో అతనికి గత కొంతకాలంగా వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయంపై నర్సింలు భార్య వసంత, నర్సమ్మ కుటుంబ సభ్యుల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. గత మూడు నెలలుగా నర్సింలు ఆ మహిళకు దూరంగా ఉంటున్నప్పటికీ.. ఆమె తరచూ ఫోన్ చేస్తూ వేధించేది. ఓ రోజు నర్సింలుకు ఫోన్ చేసిన సమయంలో దగ్గరే ఉన్న తన భార్య వసంత ఫోన్ తీసుకొని హెచ్చరించింది. ఇంకోసారి ఫోన్ చేస్తే బాగోదు అంటూ హెచ్చరించగా.. దానికి ఆమె 'నిన్ను చంపి.. నీ భర్తతో కాపురం చేస్తా' అంటూ వార్నింగ్ ఇచ్చింది. గురువారం రాత్రి భోజనం ముగించుకున్న నర్సింలు.. పొలం వద్దకు వెళ్తున్నానని భార్యకు చెప్పి ఇంట్లో నుంచి బయలుదేరాడు. ఉదయం అయినా తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన భార్య ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ వచ్చింది. కొద్దిసేపటికే పొలం గట్టున నర్సింలు విగతజీవిగా పడి ఉన్నాడని గ్రామస్థులు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న మర్పల్లి ఎస్ఐ , మోమిన్‌పేట్ సీఐ క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌తో ఆధారాలు సేకరించారు. నర్సింలును బండరాళ్లతో అంత్యం దారుణంగా కొట్టి చంపినట్లు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలంలో రక్తంతో తడిసిన రాళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న..





కాంగ్రెస్ పార్టీ ఇందిరానగర్ కాలనీ 21వ వార్డు లో

బ్రహ్మరథం పడుతున్న కాలనీవాసులు...

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 21వ వార్డు మబ్బు రామరాజు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:-

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణం ఇంద్రానగర్ కాలనీ 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతున్న ప్రచారం. విశేష స్పందన. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని ప్రతి గడప ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ పార్టీ అది ప్రజల పార్టీ అని మరొకసారి గుర్తు చేశారు కాలనీ వాసులకు. కల్వకుర్తి పట్టణంలోని 22 వార్డులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే. కార్మిక నాయకులు ఆనంద్ కుమార్ రత్నమాల చైర్మన్ అవుతారు. కల్వకుర్తి అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే సహకారం చాలా ఉంది. మన స్థానికంగా సమీపంలో ఉన్న ముఖ్యమంత్రి కూడా కల్వకుర్తి పట్టణంపై ముగ్గు చూపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజలకు న్యాయం జరుగుతుంది ఇది ప్రతి ఒక్కరు గమనించి కాంగ్రెస్ పార్టీని ఆదరించే అభిమానించి ఓటు వేయాలి వేయడంతో పాటు గెలిపించాలి అని ప్రచారంలో భాగంగా ఇందిరానగర్ కాలనీ 21వ వార్డు అభ్యర్థి రామరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో. శ్రీనివాసులు.ఆనంద్. మహేష్ వంశీ. రామకృష్ణ. గణేష్. శివ. రాకేష్. మల్లేష్. ఊరే మల్లేష్. గాంధీ. సుదర్శన్. కాలనీవాసులు మహిళలు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

